ప్రగతి మెరిసే....పల్లె మురిసే...!

- దైద గ్రామంలో ప్రగతి పరుగులు
- కనుమరుగైన ఫ్యాక్షన్
- నవరత్నాల ద్వారా ప్రజలకు రూ.23 కోట్ల 67 లక్షలు పంపిణీ

గురజాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల్లో అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన అందించారు. నిత్యం ఫ్యాక్షన్ తో కొట్టుమిట్టాడే దైద గ్రామంలో ప్రగతి పరుగులు పెడుతోంది. ఫ్యాక్షన్ తో అతలాకుతలమయ్యే గ్రామం సైతం అభివృద్ధికి దోహదపడుతోంది. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హయాంలో ఫ్యాక్షన్ కు దూరం చేశారు. కేవలం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరిని ముందుకు సాగేలా కృషి చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు ఉపాధి పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి అంటే ఏంటో తెలియని ఈ గ్రామం నేడు అత్యున్నత స్థాయిలో అభివృద్ధి బాట పట్టడం అందరిని ఆశ్చర్యచకితులను చేస్తోంది. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాలలు, వైద్యశాలలు, రోడ్లు, రహదారులు వంటి ఎన్నో సౌకర్యాలు జగనన్న హయాంలో చేకూరాయి. గ్రామం అంతా ఎటు చూసినా సిమెంటు రోడ్లు, డ్రెయిన్లుతో దర్శనమిస్తున్నాయి. సచివాలయాల ద్వారా ప్రజలకు సులభతరంగా సేవలు అందిస్తున్నారు. గత నాలుగున్నరేళ్లలో ఫ్యాక్షన్ అంటే ఏంటో ప్రజలు మరచిపోయారు. టీడీపీ హాయంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో గొడవలు, కొట్లాటలు, కక్ష్యలు, కార్పణ్యాలతో రగులుతుండేవి. నేడు అవన్నీ రూపుమాపి గ్రామాలను అభివృద్ధి బాటలో పట్టిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. కోట్లాది రూపాయలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అనేక రకాల అభివృద్ధి పనులు గ్రామ స్వరూపాన్ని మార్చేసింది. విద్యార్థులు చక్కగా చదువుకుంటూ విద్యావంతులుగా మారుతున్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాలు చేసుకుంటూ వారి జీవితాలను మెరుగు పరచుకుంటున్నారు. మొత్తం గ్రామ రూపం అతి తక్కువ కాలంలో మారిపోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



దైద గ్రామంలో నిర్మాణం చేసిన వేర్వేరు సీసీ రోడ్లు

గ్రామంలో అభివృద్ధి పనులు ఇలా..

- 9 పనులకు గాను నాడు–నేడు ద్వారా 24.22 లక్షలు
- 1 సచివాలయ భవనాల నిర్మాణం కొరకు రూ.40 లక్షలు
- 1 రైతు భరోసా కేంద్రాల నిర్మాణం కొరకు రూ.21.80 లక్షలు పనులు ప్రారంభం కాలేదు.
- 1 విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణం కొరకు రూ.20.80 లక్షలు పనులు ప్రారంభం కాలేదు.
- 5 ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మాణం కొరకు రూ. 85 లక్షలు
- 6 గ్రావెల్ రహదారుల కింద రూ.10 లక్షలు
- జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేసి నీటిని అందించేందుకు
- రూ.2 కోట్ల 70 లక్షల 50వేలు నిధులు సమకూర్చారు.
- 2 ప్రభుత్వ భవనాల నిర్మాణం కొరకు రూ. 20 లక్షలు

వైఎస్సార్ సీపీలోని అభివృద్ధి



గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యం. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయి. సంక్షేమ ఫలాలు అందుతుండటంతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉన్నారు. సీసీ రహదారులు నిర్మాణం, డ్రైనేజీలు నిర్మాణం వంటి పనులు చేపట్టారు. గతంలో ఎన్నికైన వారు కనీసం తట్ట మట్టి కూడా పోయలేదు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి పాలనా సౌలభ్యం అందించారు. కోట్ల నిధులతో గ్రామం అభివృద్ధి పరుగులు తీసింది.
– గాడిపర్తి వెంకటేశ్వర్లు


దైద గ్రామంలోని గ్రామ సచివాలయం

గ్రామంలో సంక్షేమం ఇలా..

- 418 మందికి అమ్మ ఒడి కి గాను 1.95 కోట్లు
- 266 మందికి జగనన్న విద్యాదీవెనకు గాను రూ94 లక్షలు
- 180 మందికి జగనన్న వసతి దీవెనకు గాను రూ. 30 లక్షలు
- 913 మందికి రైతు భరోసా ద్వారా రూ. 3.86 కోట్లు
- 516 మందికి క్రాపు ఇన్సురెన్సూ కింద రూ.30లక్షలు
- 195 మందికి సున్నావడ్డీ పంట రుణాలు రూ.7.40 లక్షలు
- 723 వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ. 7.06 కోట్లు
- 303 మందికి వైఎస్సార్ చేయూత కింద రూ 1.28 కోట్లు
- 189 మందికి ఇంటి నివేశన స్థలాలు మంజూరు

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో మే 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మంచికల్లు గ్రామంలో పర్యటించి ఎన్నికల ప్రవర్తన నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ తమ బృందం మే 13 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కూడా మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమాళిని పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. మండల ప్రజలు ఘర్షణలకు దూరంగా ఉండి, ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా ప్రశాంతంగా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్యవంతులను చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో వాహనాల్లో భారీగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తరలించడం నేరమని గుర్తుంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతుంటే వెంటనే భారత ఎన్నికల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా సమాచారం ఇవ్వాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం క్షేత్రస్థాయిలో స్పందించి చర్యలు చేపడుతుందన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ ప్రచారానికి అపూర్వ స్పందన



రెంటచింతల: మండలంలోని పాలువాయిగేటు, మంచికల్లు గ్రామాల్లో మాచర్ల వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, చెల్లెలు జె.నాగమణి, పార్టీ నాయకులు ఆదివారం చేపట్టిన ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పొట్లపాటి చంద్రారెడ్డి, చింత సుబ్బారావు, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, జడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గొలమారి నాగలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, గీదా సీతారామిరెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వ రరెడ్డి, ఎంపీటీసీలు లావు రత్నాకర్‌రావు, మాచర్ల అచ్చమ్మ, మంచికల్లు సొసైటీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు కె. నారాయణ, ముక్కంటి, నెవలి సీతారామిరెడ్డి, నెవలి నాగిరెడ్డి, మేకపోతుల పేర్రెడ్డి, కోటిరెడ్డి, పొట్లపాటి మల్లారెడ్డి తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం



దాచేపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని అన్ని సర్వేలు ఘంటాపథంగా చెబుతున్నాయని గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గామాలపాడులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకురాత్రి వీరయ్య, ఎంపీటీసీ షేక్ ఆదాంసాహెబ్, ఉపసర్పంచ్ షేక్ పెద్దహుస్సేన్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ చాప శేషయ్య, నాయకులు జంగా నారాయణ, జంగా ఏసయ్య, యలమల నరసింహారావు, పోలే సుధీర్, పోలే అమ్మయ్య, కొండలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



విజయపురిసౌత్ : మాచర్ల మండలం బ్రహ్మానందపురం తండా గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడివైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నియోజక వర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి, పార్టీ కార్యకర్తలపై చూపిస్తున్న అభిమానానికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మూఢావత్ రమేష్‌నాయక్, మేరాజోత్ స్వామినాయక్, కరంటోత్ గణేష్‌నాయక్, మధునాయక్, కరంటోత్ శంకర్ నాయక్, బి హనుమానాయక్, ఎస్ హనుమానాయక్, ఎం లక్ష్మానాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి కోటిరెడ్డి, చిన్నానాయక్, కరంటోత్ పర్వతాలు నాయక్, పండ్ల మంగయ్య, మట్టపల్లి నారాయణ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



నాదెండ్ల: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని చిలకలూరిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారదముని కోరారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు గుర్తించిన సమస్యాత్మక కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకున్నా పీఓలతో పాటూ నివేదిక సమర్పించాలని కోరారు. కేటాయించిన కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు అంశాలపై శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్లు వరకుమార్, జ్వాలా నరసింహం, అశ్రిపున్నిసా పాల్గొన్నారు.

ఆశీర్వదించండి....అండగా ఉంటాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

- ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి
- గురజాలలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం

గురజాల: రానున్న ఎన్నికల్లో ఆశీర్వదిస్తే మీకు అండగా ఉంటామని ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ , ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో చేయలేని ఎన్నో పనులు కేవలం 36 నెలల్లో చేసి చూపించామన్నారు. రూ.394 కోట్ల రూపాయలతో దాచేపల్లి-మాచర్ల జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, దీంతో వెనుకబడిన పల్నాడు ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. కనీసం డిగ్రీ కళాశాల లేని నియోజకవర్గంలో వైద్య చదువులు చదువుకునే అవకాశం కల్పించామన్నారు. గత ప్రభుత్వాలు నీటి సరఫరా మీద దృష్టి సారించినట్లయితే ఇప్పుడు మనకు నీటి ఎద్దడి లేకుండా ఉండేదని, జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయిని ఏర్పాటు చేసి కృష్ణమ్మ నీటిని అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ముందుగా వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు, మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్యుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవి కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), వైద్యుడు చింతలపూడి అశోక్ బాబు, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, మార్కెట్ యార్డు చైర్మన్ కె అంద్రెయ్య, సీనియర్ నాయకులు కౌన్సిలర్ పోలు వీరారెడ్డి, వేముల చలమయ్య, మన్నెం ప్రసాద్‌రావు, కొమ్మినేని బుజ్జి, ఆర్యవైశ్యులు పోలా సతీష్, బి అక్కేశ్వరరావు, మూర్తి శ్రీనివాసరావు, చింతా శ్రీనివాసరావు తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

7 మద్యం సీసాలు స్వాధీనం

దాచేపల్లి : మండలంలోని పొందుగల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ప్రైవేటు ట్రావెల్ బస్సులో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎ. సురేంద్రబాబు ఆదివారం తెలిపారు. ఎస్ఐ దాసరి శివనాగరాజు పర్యవేక్షణలో చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న ట్రావెల్ బస్సులో వినుకొండ పట్టణానికి చెందిన షేక్ కాలేషావలి వద్ద అక్రమంగా తరలిస్తున్న 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ వెల్లడించారు.


వివరాలు వెల్లడిస్తున్న సీఐ సురేంద్రబాబు

అన్నవరంలో రెండు పూరిళ్లు దగ్ధం


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


అగ్నిప్రమాదంలో కాలిపోయిన పూరిళ్లు

- రూ.7 లక్షల ఆస్తి నష్టం
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు పూరిళ్లు దగ్ధమైన ఘటన మండలంలో అన్నవరంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రూ.7 లక్షల రూపాయల మేర ఆస్తి బుగ్గిపాలైంది. వివరాలు.. గ్రామంలోని దళితవాడలో నివాసముంటున్న పోలెపోగు పిచ్చయ్య, అతడి కుమారుడు జాన్‌లకు చెందిన రెండు పూరిళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో గ్యాస్ సిలిండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఘటన సమయంలో ఇళ్లల్లో ఎవరూ లేరు. స్థానికుల సమాచారం మేరకు నరసరావుపేట అగ్ని మాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.7 లక్షలఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. రెండు ఇళ్లలో రూ.1.50 లక్షల నగదు, 5 సవర్ల బంగారంతో పాటు వస్తువులు కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కురుగుంట శ్రీనివాసరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, వాసుదేవరెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజయవంతంగా 6వ తరగతి ప్రవేశ పరీక్ష

రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఆదివారం 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. తమ పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో మొత్తం వంద సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ తెలిపారు. ప్రవేశ పరీక్షకు మొత్తం 265 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 246 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వెల్లడించారు.

పేద మహిళల కోసం కష్టపడుతున్న సీఎం జగన్

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పిన్నెల్లి సతీమణి రమాదేవి



మాచర్ల: సీఎం జగన్ మోహన్‌రెడ్డి మహిళలకు చేసిన మేలు ఎప్పుడూ మరువలేనిదని, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమాదేవి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని 8, 9, 10 వార్డులకు చెందిన కౌన్సిలర్లు మందా సంతోష్, జగన్నాధం శివయ్య, తేరాల సిద్ధయ్య యాదవ్ ఆధ్వర్యంలో పిఆర్కే సతీమణి రమాదేవి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండుటెండలో సైతం ఆమె వందలాది మహిళలతో కలిసి మూడు వార్డుల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా ప్రచారం చేశారు. సోమవారం నామినేషన్‌కు ప్రతి కార్యకర్త, అభిమాని, మహిళలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మహిళా కౌన్సిలర్లు, కౌన్సిలర్ రామాంజనేయరెడ్డి, షేక్ కరిముల్లా, మస్తాన్, గట్ల అరుణ, పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, పిన్నెల్లి హనిమిరెడ్డితో పాటు కో ఆప్షన్ మెంబర్ అల్లి జీవన్, ట్రాక్టర్ కరిముల్లా, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆదిరాల నాగమణి, పాల్గొని జే జేలు పలికారు.

రెంటచింతలలో చోరీ

రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలలోని వ్యవసాయ కార్యాలయం సమీపంలో శనివారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన గుండా రమేష్ తన కుటుంబంతో కలిసి ఈ నెల 18 న తిరుపతి పుణ్యక్షేత్రానికి కు వెళ్లి ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఇంటికి వచ్చేసరికి తలుపులు, బీరువా పగల గొట్టినట్లు గమనించారు. బీరువాలోని రూ. 85 వేల నగదు, సుమారు 550 గ్రాముల విలువైన వెండి వస్తువులు చోరీకి గురైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ఇంటికి వెళ్లి పరిశీలించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



దాచేపల్లి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ ఎ. సురేంద్రబాబు అన్నారు. నారాయణపురం , తక్కెళ్లపాడు గ్రామాల్లో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సీఐ సురేంద్ర బాబు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సక్రమించిన ఓటుని అర్హులైన ఓటర్లంతా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జీ. సంధ్యారాణి పాల్గొన్నారు.

పిన్నెల్లి నామినేషన్‌కు తరలిరండి

దుర్గి: మాచర్ల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పార్టీశ్రేణులు తరలి రావాలని పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యకటీల బుచ్చిబాబు కోరారు. సోమవారం ర్యాలీ జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి ఆర్ఎంపీకి న్యాయం చేస్తా

ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: ఆర్ఎంపిలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ వైద్యమందించి ఎవరికీ ఇబ్బంది కలగకుండా ప్రథమ చికిత్స చేసి వారి ప్రాణాలు కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆర్ఎంపిలు గ్రామీణ వైద్య సేవలు మరువలేనివ్నారు. ఆదివారం పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జరిగిన ఆర్ఎంపి గ్రామీణ ప్రాంత వైద్యుల సమావేశంలో ప్రభుత్వ విప్ పిఆర్కే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె. శ్రీనివాసరాజు, అధ్యక్షులు సదాశివ రాజ్, ఆర్గనైజర్ ఎం సిద్దేశ్వరా చార్యులు, కార్యక్రమ నిర్వాహకులు కృష్ణ జనరల్ హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పిఆర్కే మాట్లాడుతూ ఎన్నికలయ్యాక మాచర్ల నియోజక వర్గంలో గ్రామీణ వైద్యులందరికీ తప్పనిసరిగా ఇళ్ళ స్థలాలిస్తామని, ఇంటి నిర్మాణాల కోసం నిధులు కేటాయిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఆర్ఎంపి వైద్యులకు కమ్యూనిటీ హాలు నిమిత్తం స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు కాకుండా తనకు అవకాశమున్న మేరకు నిధులు కేటాయిస్తానని చెప్పారు. ఆర్ఎంపీల కోసం వచ్చిన జీఓ ద్వారా రాబోయే రోజుల్లో ఆర్ఎంపీలను గుర్తింపు డాక్టర్లుగా సర్టిఫికెట్లు మంజూరు చేయించి పథకాలు అందించేందుకు జగన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా కృష్ణ జనరల్ హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆర్ఎంపీలు చైతన్యంగా వ్యవహరించి ఏ ఒక్కరి ప్రాణం పోకుండా కీలక పాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ఆర్ఎంపీలు, పట్టణానికి చెందిన అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిఆర్కే

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

దాచేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసల వెల్లువ ప్రవాహంలా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై టీడీపీ, జనసేనల నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో దాచేపల్లి, ముత్యాలంపాడు, గామాలపాడుకి చెందిన 65 కుటుంబాలు టీడీపీ, జనసేన పార్టీలకు గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరారు. నగర పంచాయతీకి చెందిన టీడీపీ, జనసేన నాయకులు ఎలిశెట్టి రమేష్, కొప్పుల సత్యం, గోపి, అంబటి మల్లిఖార్జునరావు, పరిధిలోని 1వ వార్డుకి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బండ్ల దిబ్బయ్య, బండ్ల సిలువరాజు, బండ్ల గురవయ్య, బండ్ల మరియదాసు, జొడ్డా ఏసుబాబు, బండ్ల ఏసుబాబు, శ్రీను, బండ్ల బాలస్వామి, బండ్ల స్వామి, బండ్ల దావీదు, ముత్యాలంపాడు టీడీపీ నాయకులు పాశం నాగిరెడ్డి, పాశం కరుకర్‌రెడ్డి, ముడేల వీరారెడ్డి, ఆంకాళ్ల జాను, అంకాళ్ల మరియమ్మ, అంకాళ జయనందరావు, అంకాళ్ల జ్యోతి, అంకాళ్ల మేరివర్ధనకుమారి, అంకాళ్ల అన్వేష్, అంకాళ్ల అభిలాష్, ఉట్టి సుబ్బారావు, కొంపల్లి రమణయ్య, మద్దు చిన్న వెంకయ్య, మద్దు మనోహర్, మద్దు అనిల్‌కుమార్, సుంకర వెంకటేశ్వర్లు, మేదర యాకోబు, వంగూరి ప్రతాప్, పేరుపాగు మరియదాసు, పేరుపాగు పున్నయ్య, వంగూరి ఏసుదాసు తదితరులు కాసు సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు.


దాచేపల్లిలో టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీ లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గల్లంతైన ఇద్దరి బాలుర మృతదేహాలు లభ్యం

దుర్గి: నిండునూరేళ్ళు జీవించాల్సిన ఆ చిన్నారుల జీవితం అర్ధాంతరంగా ముగిసింది. రెండు కుటుంబాల్లో తీవ్ర దుఃఖాన్ని నింపిన విషాద ఘటన పలువురుని కంటతడి పెట్టించింది. సోహెల్ పుట్టినరోజు వేడుకలకు గుంటూరు నుంచి యూసుఫ్‌తో కలిసి సోహెల్ తల్లి మస్తాన్ బి నివసిస్తున్న అడిగొప్పలకు వచ్చారు. ఇద్దరూ మృత్యువులోనూ స్నేహాన్ని వీడలేదు. పదో తరగతి పరీక్షలు రాసి ఫలితాలు కోసం ఎదురుచూస్తూ గొప్ప చదువులు చదివి తల్లిదండ్రులకు తోడుగా నిలవాల్సిన ఆ చిన్నారుల జీవితం విషాదంగా ముగిసింది. అడిగొప్పల కుడికాలువ వద్ద శనివారం సాయంత్రం గల్లంతైన సోహెల్ (16) యూసుఫ్ (16) మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైన మృతదేహాల కోసం పోలీసులు, రెవిన్యూ యంత్రాంగం రాత్రంతా గాలించగా ఆదివారం వైకుంఠపురం కాలువ వద్ద మృతదేహాలు లభ్యమయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరయ్యారు. తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఘటనా స్థలాన్ని తహశీల్దార్ రజనీకుమారి సందర్శించారు. ఉదయం నుంచి బాలురి ఆచూకీ లభ్యమయ్యే వరకు పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తూ పర్యవేక్షించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి విచారం వ్యక్తం చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ కోటయ్య తెలిపారు.


కుడికాలువ వద్ద గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్న తహశీల్దార్ రజనీకుమారి